# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 203 ఆదివారం 28 జనవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## ప్రపంచ యుద్ధంపై చాట్ జీపీటీ హెచ్చరిక?



రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల తరువాత మూడవ ప్రపంచ యుద్ధం సంభవించే అవకాశం ఉందని ప్రపంచంలోని పలు దేశాలు ఆందోళన ?వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తన చాట్ జీపీటీలో మూడవ ప్రపంచ యుద్ధానికి సంబంధించిన అంచనాలను వెల్లడించింది. మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే ఆరు దేశాలు ఇవేనంటూ తన భవిష్యవాణి వెల్లడించింది.



## మళ్లీ రేషన్ కార్డుల దరఖాస్తులు

- తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం మళ్లీ దరఖాస్తులు.. ఈసారి మీసేవలో..
- మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ సూచన
- ఫిబ్రవరి నెలాఖరు వరకు గడువు
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా మళ్లీ అప్లై చేయాల్సిందే
- దరఖాస్తుల స్క్రూటినీ కోసం తప్పదంటూ అధికారుల వివరణ

*తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించినా సరే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. స్క్రూటినీ కోసం కొత్తగా అప్లై చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు సూచిస్తున్నారు.*

# తెలంగాణలో కుల గణన



### సీఎం రేవంత్ సంచలన నిర్ణయం..!

### బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష

### కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికలు

- నియోజకవర్గానికో ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్
- ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు
- రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలి
- ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
- ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పోరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచన

హైదరాబాద్

తెలంగాణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రేవంత్‌రెడ్డి శనివారం బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ల అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నియోజకవర్గానికో ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురుకులాలకు సొంత భవనాలకు స్థలాల గుర్తించాలని తెలిపారు. గ్రీన్ ఛానల్ ద్వారా డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపుల కోసం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూర్చాలని సీఎం రేవంత్ అధికారులకు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కుల గణన చేపట్టనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం -మిగతా3లో

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎగిరేది గులాబీ జెండానే



- కాంగ్రెస్ బీజేపీ మంచి అవగాహనతో కలిసి పని చేస్తున్నాయి
- డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంది
- ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆదానీని తిట్టి... అధికారంలోకి రాగానే దావోస్ వెళ్లి ఒప్పందాలు చేసుకొని వచ్చారు
- ఇండియా కూటమిలో చివరకు మిగిలేది రాహుల్ ఒక్కరే
- పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గొంతు వినిపించగలిగేదీ బీఆర్‌ఎస్సే
- ఈ నెల కరెంటు బిల్లు సోనియాగాంధీ కట్టిందా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

కాంగ్రెస్, బీజేపీది ఫెవికాల్ బంధం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే బీజేపీకి ఓటు వేసినట్లే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీజేపీ మంచి అవగాహనతో కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆదానీని తిట్టి. అధికారంలోకి రాగానే దావోస్ వెళ్లి ఒప్పందాలు చేసుకొని వచ్చారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు లబ్ధి చేకూర్చేలా బీజేపీ పనిచేసిందని విమర్శించారు. బీజేపీ ప్రతినిధిగా ఉన్న గవర్నర్ కూడా బీఆర్ఎస్ ప్రతిపాదించిన నామినేటెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు రాజకీయ నేపథ్యం ఉందని తరస్కరించారని.. కానీ రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కోదండరామ్‌ను మాత్రం నామినేట్ -మిగతా3లో



## అల్లదివో..


- 'మూన్ స్నైపర్' ఫోటోలు తీసిన 'నాసా' ఉపగ్రహం
- 'నాసా' ఉపగ్రహం 'లూనార్ రీకానసన్స్ ఆర్బిటర్' ప్రస్తుతం చంద్రుడి కక్ష్యలో పరిభ్రమిస్తూ పరిశోధనలు
- ఓ చిన్న చుక్కగా ఈ ఫొటోల్లో దర్శనమిస్తోన ల్యాండర్
- ఈ మైనస్ ఎలివేషన్ అనేది జాబిలిపై నిమ్న ప్రదేశాన్ని సూచిస్తుంది

## ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్న కేసీఆర్



- అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలిచిన కేసీఆర్
- సమీప బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45,000 మెజార్టీతో విజయం
- కామారెడ్డి నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన కేసీఆర్

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- బీహార్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో... పర్యటన రద్దు
- మహబూబ్ నగర్, కరీంనగర్, హైదరాబాద్‌లలో బీజేపీ సమావేశాల రద్దు
- అత్యవసర పనుల కారణంగా అమిత్ షా పర్యటన రద్దయిందన్న కిషన్ రెడ్డి
- ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పి బీజేపీ వైపు నితీశ్ కుమార్ అడుగులు

# ప్రపంచ యుద్ధంపై చాట్ జీపీటీ హెచ్చరిక?



కొద్ది రోజుల క్రితం బ్రిటిష్ ఆర్మీ చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ పాట్రిక్ సాండర్స్, నాటో జనరల్‌లు పౌరులను యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పౌరులు ఆయుధాలు చేతబట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆర్మీ చీఫ్ కోరారు. ప్రతి దేశం 'పౌర సైన్యం' మాదిరిగా శిక్షణ పొందాలని, యుద్ధం అంటూ ప్రారంభమైతే, రిజర్వ్ దళాల సామర్థ్యం సరిపోదని వారు పేర్కొన్నారు. ఈ ప్రకటనలతో యావత్ ప్రపంచం నివ్వెరపోయింది. ఈ నేపథ్యంలో అమెరికా, నాటో దేశాలు మూడో ప్రపంచ యుద్ధానికి సిద్ధమవుతున్నాయని పలు దేశాలు భావిస్తున్నాయి. ఇదిలావుండగా తాజాగా మూడవ ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల గురించి తెలియజేయాలని చాట్ జీటీపీని అడగగా, అది ఆరు హాట్‌స్పాట్‌లను వెల్లడించింది. 'డైలీ స్టార్' నివేదిక ప్రకారం, ఈ ఆరు ప్రదేశాలు ప్రపంచ యుద్ధం తలెత్తే ఘర్షణ పాయింట్లు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొరియా ద్వీపకల్పం:**
ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య ఉద్రిక్తత తారాస్థాయికి చేరింది. ఈ వివాదంలో అమెరికా ప్రమేయంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఉత్తర కొరియా తరచూ నూతన క్షిపణులను పరీక్షిస్తోంది. ఉత్తర కొరియాకు చైనా తదితర దేశాల నుంచి మద్దతు లభిస్తోంది. అందుకే ఇక్కడ నుండి ఎప్పుడైనా మూడవ ప్రపంచ యుద్ధం మొదలు కానుంది.

**మిడిల్ ఈస్ట్:**
కొన్ని దశాబ్దాలుగా మిడిల్ ఈస్ట్ ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య వివాదం ఇంకా ఒక గట్టున పడలేదు. ఇంతలో ఇరాన్‌తో పాటు పొరుగు దేశాల ప్రమేయం ఈ దేశాల ఉద్రిక్తతలను మరింతగా పెంచింది. సిరియాలో అంతర్యుద్ధం జరుగుతోంది. ఇది ఎప్పుడైనా ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు.

**తైవాన్ జలసంధి**
చైనా, తైవాన్ మధ్య చోటుచేసుకున్న ఉద్రిక్తత మరిన్ని మలుపులు తిరుగుతోంది. దీనిపై అమెరికా దృష్టి సారించడంతో పరిస్థితిని మరింత దిగజారుతోంది. ఆసియా-పసిఫిక్‌కు చెందిన ఈ ప్రాంతంలో ఏ సమయంలోనైనా మూడో ప్రపంచ యుద్ధం తలెత్తవచ్చు.

**తూర్పు ఐరోపా:**
ఈ జాబితాలో తూర్పు ఐరోపా ప్రాంతాలు నాల్గవ స్థానంలో ఉన్నాయి. రష్యా, ఉక్రెయిన్, నాటోకు సంబంధించిన ఘర్షణల కారణంగా తూర్పు ఐరోపాలో ఉద్రిక్తత అంతకంతకూ పెరుగుతోంది. ఇది ఎప్పుడైనా తీవ్ర ఘర్షణలకు దారితీయవచ్చు.

**దక్షిణ చైనా సముద్రం:**
దక్షిణ చైనా సముద్రానికి సంబంధించి చైనా, దాని పొరుగు దేశాల మధ్య నిరంతర వివాదాలు నడుస్తున్నాయి. అమెరికా లాంటి అగ్రరాజ్యాలు దీనికి ఆజ్యం పోస్తున్నాయనే ఆరోపణలున్నాయి. అటువంటి పరిస్థితిలో ఇక్కడి ఉద్రిక్తతలు ఎప్పుడైనా తీవ్రస్థాయికి చేరుకోవచ్చు. మూడవ ప్రపంచ యుద్ధం ఇక్కడి నుంచే మొదలయ్యే అవకాశం ఉంది.

**భారత్-పాక్ సరిహద్దు:**
భారత్-పాక్ మధ్య దశాబ్దాలుగా ఉద్రిక్తత కొనసాగుతోంది. సరిహద్దుల్లో తరచూ కాల్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ రెండు దేశాల మధ్య రెండుసార్లు యుద్ధం జరిగింది. అయితే అది ఇతర దేశాలను ప్రభావితం చేయలేదు. గత నాలుగు సంవత్సరాలుగా సరిహద్దులో శాంతియుత వాతావరణ ఉంది. అయినప్పటికీ ఇక్కడ నుంచి కూడా ప్రపంచ యుద్ధం మొదలయ్యే అవకాశాలున్నాయని చాట్ జీపీటీ అంచనా వేస్తోంది. ఈ రెండు దేశాలకు అణు సామర్థ్యం ఉందని కూడా చాట్ జీపీటీ గుర్తు చేస్తోంది.

# బడ్జెట్‌లో రాబోయే కీలక ప్రకటనలు ఇవేనా?

మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరి 1న చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోసారి దీన్ని పార్లమెంట్‌లో చదవనున్నారు. ఈ ఏడాది సార్వత్రిక ఎ?న్నికలు ఉండడంతో ఇది మధ్యంతర బడ్జెట్ కావడం విశేషం. అయితే ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేయాల్సిన ఖర్చులు, గడిచిన ఏడాదిలో ఖజానాకు వచ్చిన రాబడులను వివరిస్తుంది. పేదలు, యువత, రైతులు, మహిళలకు ఈసారి బడ్జెట్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. బడ్జెట్‌లో ఈ కింది అంశాలకు సంబంధించి కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.




ౖమహిళలకు బడ్జెట్ కేటాయింపులు పెంచే అవకాశం ఉంది. గత 10 ఏళ్లలో కేటాయింపులు 30 శాతం పెరిగాయని తెలుస్తుంది. ౖకొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారు తీసుకునే డబ్బుపై వడ్డీ రాయితీ పథకం ప్రకటించే వీలుంది. రైతులకు పంటబీమాతో పాటు తమకు తమ కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా, జీవిత బీమా కల్పించే అవకాశం ఉంది. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు స్వచ్ఛమైన ఇంధనంకు సంబంధించి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. విద్య, ఆరోగ్య సంరక్షణకు మరిన్ని నిధులు కేటాయించే వీలుంది. మేక్ ఇన్ ఇండియా ద్వారా పరిశ్రమలకు మరింత ప్రోత్సాహాకాలు ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. కిసాన్ సమ్మాన్ నిధి కింది ఇచ్చే నగదును పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# కేరళ గవర్నర్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత పెంపు


తిరువనంతపురం: సీపీఐ(ఎం) అనుబంధ సంస్థ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థులు చేపట్టిన నిరసనల నేపథ్యంలో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలతో- కేటగిరి భద్రతను మరింత విస్తరిస్తున్నా మని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కేరళ రాజ్‌భవన్‌కు తెలియజేసింది. ఈ విషయాన్ని కేరళ రాజ్‌భవన్ 'ఎక్స్' ట్విటర్‌లో పేర్కొంది. ?
సీపీఐ(ఎం) అనుబంధ సంస్థ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా శనివారం కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌కు వ్యతిరేకంగా నల్ల జెండాలతో నిరసనకు దిగారు. గవర్నర్ ఆరిఫ్ కొట్టారక్కర జిల్లాలో ఓ కార్యక్రమానికి హాజరుకావటానికి వెళుతున్న సమయంలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ విద్యార్థులు గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. నల్ల జెండాలతో నిరసన తెలిపారు. విద్యార్థుల నిరసనతో విసిగిపో?యిన గవర్నర్ ఆరిఫ్.. అనూహ్యంగా



రోడ్డు పక్కన్న ఉన్న ఓ షాప్ ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొని.. అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో అక్కడ గందరగోళ వాతావరణం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటన కొల్లాం జిల్లాలో జరిగింది. గవర్నర్ అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను పోలీసులకు తెలియజేశారు. నిరసన ఘటనపై గవర్నర్ ఆరిఫ్ .. ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌పై విమర్శలు చేశారు. పినరయ్ విజయన్ ప్రభుత్వం.. రాష్ట్రంలో అధర్మం, అశాంతిని ప్రేరేపిస్తోందని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడితో సహా పలువురి నాయకులపై కోర్టుల్లో క్రిమినల్ కేసులు ఉన్నా సీఎం పినరయ్ విజయన్ వారిని కాపాడటానికి పోలీసులకు దిశానిర్దేశం చేస్తున్నారని విమర్శించారు. ఇక కొంత కాలంగా కేరళ సీఎం, గవర్నర్ మధ్యలు విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అదేవిధంగా గతంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు సైతం గవర్నర్ ఆరిఫ్‌పై పలుమార్లు నిరసన వ్యక్తం చేశారు.

# బిహార్‌లో ఆసక్తికర రాజకీయం

**పట్నా:** ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మహా కూటమి నుంచి వైదొలిగి బీజేపీలో చేరి.. మళ్లీ సీఎం అవుతారని ప్రచారం జరుగుతున్నప్పటి నుంచి బిహార్‌లో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా జేడీ(యూ), ఆర్జేడీ పార్టీల్లో జరగుతున్న చర్చలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పక్క పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు నితీష కుమార్ పార్టీ జేడీ(యూ) తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.
ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 10 మందితో జేడీయూ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మరోవైపు జేడీ(యూ) ఎమ్మెల్యేల్లో 13 మందిని లాగేందుకు ఆర్జేడీ అధినేత లాలూ సైతం వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలంతా పట్నాలో అందుబాటులో ఉండాలని లాలూ ఆదేశించారు. నితీష్ కుమార్ మహా కూటమిని మారే సమయంలో బిహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.
శనివారం రాత్రి 7 గంటలకు పార్టీ ఎమ్మెల్యేలతో నితీష్ చర్చలు అయితే ఈ రాత్రికి నితీష్ సీఎంగా రాజీనామా చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. బీజేపీ మద్దతుతో రేపు(ఆదివారం) మరోసారి బీహార్ సీఎంగా నితీష్ ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఆదివారం తెలంగాణలో పర్యటన రద్దు చేసుకున్న కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రేపు బిహార్ వెళ్లనున్నారు. ఆదివారం పట్నాలో బీజేపీ ఎమ్మెల్యేలతో వారు సమావేశం కానున్నారు.




**కూటమి నుంచి జేడీ(యూ) వైదొలగడంపై ఎలాంటి సమాచారం లేదు'**
ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన అధికార మహాఘట్‌బంధన్ సంకీర్ణానికి జేడీ(యూ) సారథి, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గుడ్‌బై చెప్పి ఎన్డీఏ కూటమిలో చేరడం దాదాపుగా ఖాయమైందని తెలుస్తోంది. బిహార్ రాజకీయాలు వేడెక్కాయి. ఇక.. పాత నేస్తం బీజేపీతో మళ్లీ జట్టు కట్టి నితీస్ కుమారు కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో బిహార్ సీఎం నితీష్‌కుమార్‌పై వస్తున్న వార్తలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ప్రతిపక్షాల 'ఇండియా కూటమి'నుంచి నితీష్ జేడి(యూ) పార్టీ వైదులుగుతుందన్న కచ్చితమైన సమాచారం లేదన్నారు. ఇక.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఏర్పాటు అయిన 'ఇండియా కూటమి'లో జేడీ (యూ) ఓ కీలకమైన పార్టీ జేడీ(యూ) అని తెలిపారు. 'నాకు నితీష్ కుమార్ నుంచి ఎటువంటి సమాచారం లేదు. ఈ విషయం నేను లేఖ కూడా రాశారు. వారితో మాట్లాడుదామని ప్రయత్నం చేశాను. కానీ, నితీష్? కుమార్ మనసులో ఏం ఉందో నాకు తెలియదు' అని ఖర్గే పేర్కొన్నారు. రేపు( ఆదివారం) ఢిల్లీ వెళ్లి బిహార్‌లో చోటుచేసుకుంటున్న రాజకీయ అనిశ్చితిపై పూర్తి సమాచారం తెలుసుకుంటానని.. ఈ వ్యవహారంపై చర్చ జరుపుతామని అన్నారు. నితీష్ కుమార్ రాజీనామా చేయబోతున్న విషయం తనకు తెలియదని, గవర్నర్‌ను కలుస్తారన్న దానిపై కూడా తనకు స్పష్టత లేదని అ?న్నారు. ఇక.. ఈ విషయంపై ప్రస్తుతం అధికారికంగా మాట్లాడలేనని అన్నారు. రేపటి వరకు ఏం జరుగుతుందో చూస్తామని ఖర్గే తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష 'ఇండియా కూటమి' సంబంధించిన నేతల ఫోన్లకు నితీష్ కుమార్ స్పందించకపోవటం గమనార్హం. సోనియా గాంధీ కాల్ చేసినా.. ఏఐసీసీ చీఫ్ ఖర్గే మూడుసార్లు ఫోన్ చేసినా నితీష్ కుమార్ స్పందించలేదు. మరోవైపు.. లాలూప్రసాద్ యాదవ్ ఐదుసార్లు ఫోన్ చేసినా నితీష్ లిఫ్ట్ చేయకపోవటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## నిజ్జర్ హత్య కేసు..
## కెనడా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ కీలక వ్యాఖ్యలు





**ఒట్టావో:** ఖలిస్తానీ ఉద్యమ నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ నుంచి పూర్తి సహకారం అందుతోందని కెనడా తాజా మాజీ నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ అడ్వైజర్ జోడీ థామస్ తెలిపారు. శుక్రవారం ఆమె తన పదవి నుంచి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 'నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ పూర్తిగా సహకరిస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ బలోపేతమయ్యే దిశగా ముందుకు వెళుతున్నాయి. నిజ్జర్ హత్య కేసులో ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ చేస్తోంది. విచారణ సాఫీగా సాగేందుకు భారత్ మాతో కలిసి పనిచేస్తోంది' అని థామస్ చెప్పారు. కెనడాలోని బ్రిటీష్ కొలంబియాలో ఉన్న సర్రే నగరంలో 2023 జూన్ 18న నిజ్జర్ హత్య జరిగింది. ఈ హత్యకు భారత్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్(రా) వింగ్‌కు చెందిన ఏజెంట్లకు ఉన్న లింకుపై విచారణ చేపట్టామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఆ దేశ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యల తర్వాత ఇరు దేశాలు రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. ట్రూడో వ్యాఖ్యలు అభ్యంతరకరమని అప్పట్లో భారత్ ఖండించింది.

## అల్లదివో..



జపాన్ ల్యాండర్ చంద్రుడిపై దిగకముందు, దిగిన తర్వాత 'క్లిక్'మనిపించిన 'నాసా' ఉపగ్రహం. 'నాసా' ఉపగ్రహం 'లూనార్ రీకానసన్స్ ఆర్బిటర్' ప్రస్తుతం చంద్రుడి కక్ష్యలో పరిభ్రమిస్తూ పరిశోధనలు చేస్తోంది. ఈ నెల 19న జపాన్ 'స్లిమ్' ల్యాండర్ జాబిలిపై దిగింది. అనంతరం ఐదు రోజులకు అంటే ఈ నెల 24న 'నాసా' ఆర్బిటర్... 'మూన్ స్నైపర్' దిగిన ప్రాంతం మీదుగా ప్రయాణించింది. ఆ సందర్భంగా జాబిలి ఉపరితలానికి 80 కిలోమీటర్ల ఎత్తు నుంచి జపాన్ 'స్లిమ్' ల్యాండర్ ఛాయాచిత్రాలను తన కెమెరాలో బంధించింది. 'నాసా' శుక్రవారం వాటిని విడుదల చేసింది. ఓ చిన్న చుక్కగా ల్యాండర్ ఈ ఫొటోల్లో దర్శనమిస్తోంది. చంద్రుడిపై 13.3160 డిగ్రీల దక్షిణ అక్షాంశ, 25.2510 తూర్పు రేఖాంశ ప్రదేశంలో, మైనస్ 912 మీటర్ల (మైనస్ 2,992 అడుగుల) ఎలివేషన్లో 'మూన్ స్నైపర్' దిగింది. ఈ మైనస్ ఎలివేషన్ అనేది జాబిలిపై నిమ్న ప్రదేశాన్ని సూచిస్తుంది. ఎందుకంటే.. చంద్రుడి ఉపరితలం కంటే దిగువన షియోలీ బిలం (భారీ గుంత) వాలులో 'మూన్ స్నైపర్' దిగింది.

## 'ఇండియా కూటమి ఎక్కడ? అందరూ వెళ్లిపోతున్నారు'



ప్రతిపక్ష 'ఇండియా కూటమి'లో ఒక్కొక్కరుగా తమ పార్టీలు వైదొలుగుతన్నట్లు ప్రకటించటం వల్ల కాంగ్రెస్ ఢీలా పడిపోతుంది. ఇదే సమయంలో ఇండియా కూటమిపై బీజేపీ నేతలు విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ప్రతిపక్షాల 'ఇండియా కూటమి' ఎక్కడ ఉందని బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్ ప్రశ్నించారు. బెంగాల్‌లో టీఎంసీ, పంజాబ్‌లో ఆప్.. ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చి ఒంటరిగా పోటీ చేస్తామన్న విషయం తెలిసిందే. మరోవైపు బిహార్‌లో కూడా నితీష్ కుమార్ 'ఇండియా కూటమి'కి గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరి మళ్లీ సీఎం అవుతారని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష 'ఇండియా కూటమి'పై బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఇండియా కూటమి ' అనేది దేశంలోని ఓటర్లలో అపనమ్మకాలను సృష్టించి.. వారిని మోసం చేయడానికే ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దేశంలో కూటమి కనిపించటం లేదన్నారు. 'అసలు కూటమి అనేదే లేదు. అందులో ఉండే భాగస్వామ్య పార్టీలు బయటకు వెళున్నాయి. బెంగాల్‌లో ఇండియా కూటమి లేదు. ప్రజలు, ఓటర్లను మోసం చేయడానికి ప్రతిపక్షాలు ఈ కూటమిని ఏర్పాటు చేశారు. చివరికి సీపీఐ(ఎం) కూడా కూటమిలో లేమని ప్రకటించింది' అని ఎంపీ దిలీప్ ఘోష్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ మొత్తం ఒక్క సీటు కూడా గెవలకుండా తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు. ఇక.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈసారి సగం కంటే తక్కువ సీట్లకే పరిమితం కానుందని తెలిపారు. బిహార్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై దిలీప్ ఘోష్ స్పందిస్తూ.. అక్కడ విడిగా పోటీ చేయలేరు.. అలా అని కలిసి పోటీ చేయలేని పరిస్థితి ఉందని కూటమి పార్టీలపై విమర్శలు గుప్పించారు.

## తలొగ్గిన సర్కార్.. మరాఠా రిజర్వేషన్ల ఆందోళనకు ఫుల్‌స్టాప్

మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల కోసం సాగుతున్న ఆందోళనకు ఫుల్‌స్టాప్ పడింది. మహారాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన అన్ని చర్చలు సఫలమవ్వడంతో మరాఠా రిజర్వేషన్ల పోరాటనేత మనోజ్ జరాంగే పాటిల్ నేడు(శనివారం) తన ఆందోళన విరమించనున్నారు. తమ డిమాండ్లను నెరవేరుస్తామని మహా సర్కార్ హామీ ఇవ్వడంతో పాటిల్ ఈ ఉదయం 8 గంటలకు తన నిరాహార దిక్షను విరమించారు. సీఎం ఏక్‌నాథ్ షిండే నవీ ముంబైలోని దీక్షా శిబిరానికి చేరుకుని మనోజ్ జరాంగేకి పళ్ల రసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింపజేశారు. అలాగే, రిజర్వేషన్లపై ప్రభుత్వ హామీలకు సంబంధించిన పత్రాన్ని జరాంగేకు సీఎం అందించారు. అనంతరం సీఎం ఏక్‌నాథ్ షిండే, మనోజ్ జరాంగే ఇద్దరూ కలిసి నవీ ముంబైలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా మరాఠాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మనోజ్ జరాంగే నేతృత్వంలో కొంతకాలంగా ఉద్యమం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, వీరి డిమాండ్లను మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ క్రమంలో శుక్రవారం జరాంగే మహారాష్ట్ర ప్రభుత్వానికి కొత్త డిమాండ్ వినిపించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని శనివారం ఉదయం 11 గంటల వరకు ప్రభుత్వానికి మనోజ్ జరాంగే అల్టిమేటం ఇచ్చారు. లేని పక్షంలో ముంబై నగరాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. భారీ ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఆజాద్ మైదాన్ దగ్గర ఆందోళనకు మరాఠా ఉద్యమకారులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఒక్కసారి అడుగు పడిందంటే వెనక్కి తిరిగి చూసేది లేదు. మా డిమాండ్‌ను సాధించుకున్నాకే తిరిగి ఇంటికి వెళ్తాం' అని జరాంగే ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎగిరేది గులాబీ జెండానే

-మొదటి పేజి తరువాయి

చేశారని తెలిపారు. ఇండియా కూటమిలో చివరకు మిగిలేది రాహుల్ ఒక్కరే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రా అని తిరుగుతుంటే%"ా% కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు రాహుల్ ఛోడో అని వదిలి వెళుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అహంకారం వల్లనే ప్రతిపక్షాలు కాంగ్రెస్‌ను వదిలి వెళుతున్నాయని విమర్శించారు. కూటమిలో చివరికు మిగిలేది రాహుల్ గాంధీ ఒక్కరేనని అన్నారు. ఢిల్లీలో మోదీని ఆపాలంటే కాంగ్రెస్ పార్టీతో కాదని ఆయన అన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి లేక మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే చేతులెత్తేసిందని విమర్శించారు.

### పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గొంతు వినిపించగలిగేదీ బీఆర్ఎస్సే

పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ, బీహార్‌లో నితీశ్ కుమార్, పంజాబ్‌లో ఆమ్ ఆర్మీ పార్టీ మాదిరే తెలంగాణలో కేసీఆర్ నాయకత్వానికి తెలంగాణ ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. మోదీని అపేది ముమ్మాటికీ బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీల లీడర్లే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, వంటి బీజేపీ లీడర్లను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించింది కాంగ్రెస్ కాదు బీఆర్ఎస్ అని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. తెలంగాణ ప్రజల గొంతును పార్లమెంట్‌లో వినిపించగలిగేది గులాబీ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కాకుండా బీఆర్ఎస్ వంటి పార్టీలకు ఓట్లు వేయాలని కోరారు.



### ఈ నెల కరెంటు బిల్లు సోనియాగాంధీ కట్టిందా

మోసం కాంగ్రెస్ నైజమని.. హామీలను ఎత్తగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలు వేస్తుందని కేటీఆర్ విమర్శించారు. ఓడ మీద ఉన్నప్పుడు ఓడ మల్లన్న ఒడ్డుకెక్కినంక బోడ మల్లన్న ఇదే కాంగ్రెస్ పార్టీ నైజమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉన్న కోటిన్నర మంది అర్హులైన మహిళలకు రెండున్నర వేల రూపాయల మహాలక్ష్మిని పార్లమెంటు ఎన్నికలకు ముందే అందించాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇంటికి వచ్చి వివరాలు తీసుకొని సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం ప్రచారం కోసం ప్రజలను లైన్‌లో నిలబెట్టి గందరగోళానికి గురి చేశారని అన్నారు. పరిపాలనపరమైన కారణాలు చెప్పి హామీలను ఎత్తగొట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. వచ్చేనెల బిల్లు కట్టవద్దు సోనియా కడుతుందని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేటీఆర్ గుర్తు చేశారు. మరి ఈ నెల కరెంటు బిల్లు సోనియాగాంధీ కట్టిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో షాక్ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.

### మోదీ ప్రధానమంత్రి కాదు పిరమైన ప్రధానమంత్రి

కిషన్ రెడ్డికి మరోసారి ఒటు అడిగే హక్కు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్ రెడ్డి.. సానుభూతితో గత పార్లమెంట్ ఎన్నికల్లో కిషన్ రెడ్డి గెలిచిండని అన్నారు. ఈ ఐదేండ్లలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కిషన్ రెడ్డి ఏం చేశారో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు ఏదైనా ఒక్క ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు తీసుకొచ్చిండా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో అతిపెద్ద గుడి కట్టింది పీజేఆర్ కుటుంబం%"ా% ఆయన కుమారుడు మన పార్టీలో ఉన్న ఏ రోజు దాన్ని ప్రచారానికి వాడుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. రామ మందిరం కట్టడం మంచిదే కానీ రాజకీయంగా, పరిపాలనాపరంగా బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రధాని అయిన తర్వాత అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. మోదీ ప్రధానమంత్రి కాదు పిరమైన ప్రధానమంత్రి అని విమర్శించారు. భారతదేశంలో అత్యంత అట్టర్ ఫ్లాప్ కేంద్ర మంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కిషన్ రెడ్డి మాత్రమే అని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా హైదరాబాద్‌లోమల్ల ఎగిరేది గులాబీ జెండానే అని స్పష్టం చేశారు.

# మళ్లీ రేషన్ కార్డుల దరఖాస్తులు

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పథకాల అమలుపై దృష్టి పెట్టింది. ప్రధానంగా ఎన్నికల హామిల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలపైనే ఫోకస్ పెడుతోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు ఆరోగ్య శ్రీ బీమా పెంపు నిర్ణయాలను పట్టాలెక్కించింది. ప్రజాపాలన కార్యక్రమం పేరుతో పలు పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పటికే డేటా ఎంట్రీ కూడా పూర్తి చేసింది. త్వరలోనే అర్హుల జాబితాను కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే? రేషన్ కార్డుల జారీపై కూడా దృష్టిపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.

తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించినా సరే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. స్క్రూటినీ కోసం కొత్తగా అప్లై చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు సూచిస్తున్నారు. ఇంతకుముందు అవకాశం ఇవ్వని కేటగిరీకి చెందిన వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇందుకోసం ఫిబ్రవరి నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు విధించిందని చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఆరు హామీలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రజాపాలన పేరుతో ఊరూరా సభలు ఏర్పాటు చేసి అర్హుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అభయహస్తం, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డుల కోసం వైట్ పేపర్ పై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇలా సేకరించిన దరఖాస్తులను ప్రస్తుతం ఆన్ లైన్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలోనే కొత్త రేషన్ కార్డులకు మీసేవ ద్వారా మరోమారు దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్లికేషన్లను ప్రాసెస్ చేయడానికి మీసేవ లో



దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించింది.

త్వరలోనే కొత్త కార్డులను మంజూరూ చేయాలని భావిస్తోంది. ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా ఐదు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఇందుకోసం సిద్ధం చేసిన దరఖాస్తు ఫారమ్ లో ప్రత్యేకంగా రేషన్ కార్డు కోసం ఆప్షన్ ఇవ్వలేదు. అయితే ఈ విషయంపై కాస్త గందరగోళం ఏర్పడినప్పటికీ? సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు కీలక ప్రకటన చేశారు. తెల్ల కాగితంపై రాసి రేషన్ కార్డు కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చని చెప్పారు. ఫలితంగా చాలా మంది కొత్త రేషన్ కార్డు కోసం తెల్ల కాగితంపై రాసి దరఖాస్తు పెట్టుకున్నారు. ఇక దరఖాస్తు చేసుకొనివాళ్లు చాలా మంది ఉన్నారు. అయితే రేషన్ కార్డుల మంజూరు విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది సర్కార్. కొత్త కార్డుల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా? ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించే ఆలోచనలో ఉంది. వచ్చే ఫిబ్రవరి మాసంలో మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించే దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉంది.ప్రతి స్కీమ్ తో పాటు ఇతర అంశాల్లోనూ రేషన్ కార్డు అత్యంత కీలకంగా మారింది.గత ప్రభుత్వంలో సుమారు ఆరేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ లేదు. ఉన్న కార్డుల్లో పేర్ల నమోదుకు కూడా అవకాశం ఇవ్వలేదు. దరఖాస్తు చేసుకున్నవారికి ఎదురుచూపులే మిగిలాయి. రేషన్ తో పాటు ఆరోగ్య శ్రీ సేవలకు ఈ కార్డు తప్పనిసరి. కొత్తగా రేషన్ కార్డులు జారీ కాకపోవడంతో అర్హులైన వారికి ఆయా సేవలు అందడంలేదన్న విమర్శలు లేకపోలేదు. అయితే ఎన్నికల హామిల్లో భాగంగా? తాము అధికారంలోకి వస్తే కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేస్తామని ప్రకటించింది. అందుకు తగ్గటే ఏర్పాట్లను సిద్ధం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. మరోవైపు ఈనెల 31వ తేదీతో ఈకేవైసీ గడువు ముగియనుంది. ఫలితంగా రేషన్ లబ్ధిదారుల విషయంలో మరింత క్లారిటీ రానుంది. మరోవైపు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను కూడా ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేసి అర్హులైన వారికి వాటికి అందజేయాలని కాంగ్రెస్ సర్కార్ భావిస్తోంది.అయితే ప్రజాపాలనలో దరఖాస్తు చేసున్నవారు మళ్లీ చేసుకోవాలా?? లేక మిగిలిపోయినవారు మాత్రమే అప్లయ్ చేసుకోవాలా అనేది తెలియాల్సి ఉంటుంది.మన రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 2.8 కోట్ల మందికిపైగా లబ్ధి పొందుతున్నారు. ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో కోటికి పైగా అభయహస్తానికి సంబంధించినవి ఉండగా? 20 లక్షల దరఖాస్తులు పలు సమస్యలపై వచ్చినట్లు అధికారవర్గాలు చెప్పాయి. ఇందులోనూ అత్యధికంగా రేషన్ కార్డుల కోసం వచ్చాయని పేర్కొన్నారు.

# తెలంగాణలో కుల గణన..

-మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం ఈ నిర్ణయానికి కట్టుబడి ఉందన్నారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై శనివారం రేవంత్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. మహాత్మా జ్యోతిభాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్‌ను మరింత సమర్థం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని సూచించారు. స్కూల్ భవనాల నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లింపులు చేయాలన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని... ఈ పథకం గతంలో కంటే ఎక్కువ మందికి అందేలా చూడాలన్నారు. ర్యాంకింగ్స్ ఆధారంగా విదేశాల్లోని టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలని ఆదేశించారు. ఆయా యూనివర్సిటీలలో చదివే మన విద్యార్థులకు ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాలతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్?గా తీర్చిదిద్దాలన్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఎక్కువమంది విద్యార్థులు ఒకేచోట చదువుకుంటే వారిలో పోటీతత్వం పెరుగుతుందన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పోరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని... కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్‌ను సమీకరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు ఇచ్చే దుప్పట్లు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, పుస్తకాలకు కూడా కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు సమీకరించాలన్నారు. ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్‌ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలని చెప్పారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్‌లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, దీంతో స్కూళ్ల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ కూడా మరింత మెరుగ్గా చేసే వీలుంటుందని చెప్పారు.

నియోజకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి సరిపడే స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో వీలు కాకుంటే ప్రత్యామ్నాయంగా అదే సెగ్మెంట్‌లో మరో పట్టణం, లేదంటే మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకుపైగా విస్తీర్ణం ఉన్న స్కూల్ ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలుంటే పరిశీలించాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థల, కంపెనీల సహకారం తీసుకోవాలని చెప్పారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ) ఫండ్స్‌ని సమీకరించాలని, ముందుకు వచ్చే దాతల నుంచి విరాళాలు స్వీకరించి ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కల్యాణమస్తు, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్‌ను రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న బీసీ స్టడీ సర్కిల్స్‌ను ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం యూనిట్‌గా ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని అన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇచ్చేలా అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

## ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్న కేసీఆర్



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫిబ్రవరి 1వ తేదీన ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. స్పీకర్ సమక్షంలో ఆయన ప్రమాణం చేస్తారు. గజ్వేల్ నుంచి గెలిచిన కేసీఆర్ ఆసుపత్రిలో చేరడంతో ఇప్పటి వరకు ప్రమాణ స్వీకారం చేయలేదు. కేసీఆర్ గత ఏడాది డిసెంబర్ 7వ తేదీ అర్ధరాత్రి తన ఫాంహౌస్‌లో బాత్రూంలో కాలు జారిపడ్డారు. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయమై ఆసుపత్రిలో చేరారు. ఇటీవల ఆయన కోలుకున్నారు. దీంతో త్వరలో ప్రమాణం చేయనున్నారు. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. గజ్వేల్ నుంచి కేసీఆర్ వరుసగా మూడోసారి విజయం సాధించారు. ఇటీవలి ఎన్నికల్లో సమీప బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45 వేల మెజార్టీతో విజయం సాధించారు. కామారెడ్డి నుంచి కూడా పోటీ చేసినప్పటికీ బీజేపీ నుంచి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి చేతిలో ఓడిపోయారు. కామారెడ్డి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పోటీ చేశారు. కానీ నాటి ముఖ్యమంత్రి అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిలని ఓడించి వెంకటరమణారెడ్డి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలామంది గత డిసెంబర్ నెలలోనే ప్రమాణం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులచే ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించిన మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ప్రమాణం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ అయ్యాకే ప్రమాణం చేశారు.

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు..



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది. ఈ మేరకు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడించారు. అత్యవసర పనుల కారణంగా అమిత్ షా పర్యటన రద్దయిందని తెలిపారు. ఆదివారం మహబూబ్ నగర్, కరీంనగర్, హైదరాబాద్‌లలో నిర్వహించాల్సిన సమావేశాలు రద్దయ్యాయి. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహాకూటమి నుంచి బయటకు వస్తారని.. ఆ తర్వాత బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలోనే అమిత్ షాను బిహార్ లోక్‌జనశక్తి (రాంవిలాస్) పార్టీ నేత చిరాగ్ పాశ్వాన్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర పరిస్థితులపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే షా పర్యటన రద్దయ్యిందని, త్వరలోనే మరోసారి పర్యటన ఖరారు చేసే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## తెలంగాణలో భూప్రకంపనలు.. పరుగులు తీసిన జనం



సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో కలకలం రేగింది. జిల్లా కేంద్రంతో పాటు న్యాల్కల్, ముంగి తదితర గ్రామాల్లో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో స్వల్పంగా ప్రకంపనలు వచ్చాయి ప్రకంపనలు రావడంతో జనం ఇండ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. భూ ప్రకంపనలపై అధికారులు ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కేసీఆర్ కాలి గోటికి సరితూగని వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నరు: మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి




**నల్లగొండ:** కేసీఆర్ కాలి గోటికి కూడా సరితూగని వాళ్లు ఆయనపై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కాలం నుంచే కుట్రలు చేసిందని ఆయన ఆరోపించారు. నల్లగొండలో శనివారం జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల బాధలు తెలిసిన నేత కేసీఆర్ అని, అందుకే కరెంట్ కోతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దామని చెప్పారు. ధాన్యం, ఆహార ఉత్పత్తుల్లో అగ్రగామిగా తీర్చిదిద్దారని, తెలంగాణను తన కుటుంబంగా భావించి కష్టపడ్డారని అన్నారు. ఇంకా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. 'పాలకులకు ప్రజలపట్ల ప్రేమ ఉంటే ఏదైనా సాధ్యం. అందుకు కేసీఆర్ నిదర్శనం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన పార్టీ బీఆరెస్. కాంగ్రెస్ '420' హామీలు ఇచ్చింది. మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి జుట్ల పంచాయతీ పెట్టారు. మిగతా హామీల గురుంచి అడిగితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. బూతులు, ఎదురు దాడికి భయపడే వాళ్ళు ఎవరూ లేరు. వీళ్లు పదవుల కోసం హైకమాండ్‌కు బానిసలుగా మారారు. ఎన్ని రోజులు అబద్ధం చెప్తారు..? కేసులు చాలా చూసి చూసి వచ్చాం. బయపడేది లేదు. కేసీఆర్ కాలి గోటికి సరిపోని వాళ్లు ఆయన మీద మాట్లాడుతున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.


'మేం కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టలేదు. గతంలో కేసులు పెట్టించిన కాంగ్రెస్ నేతలను ప్రజలు శంకరగిరి మాన్యాలు పట్టించారు. సాగర్ ఎడమ కాల్వ నీటిని తరలించుకుపోతుంటే పట్టించు కోలేదు. కృష్ణ జలాలను తరలించుకుపోతుంటే హారతులు పట్టిన ద్రోహులు మీరు. హామీలు నెరవేర్చడం చేత కాక కేసీఆర్‌పై నెపం నెడుతున్నారు. మాతో పెట్టుకోవద్దు. నికార్సైన ఉద్యమకారులం మేం. నేను వ్యక్తిగత ఆరోపణలకు దిగితే రోడ్ల మీద తిరగలేవు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతరా..? మంత్రి పదవి ఇచ్చింది అందుకేనా..? ఇంత అహకారపూరిత మాటలు ఎందుకు..? రైతులకు డబ్బులు ఇవ్వలేనప్పుడు కాళ్ళు పట్టుకుని చెప్పుకోవాలి. బీఆరెస్ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం నిలబడుతది. నల్లగొండ ప్రజల చైతన్యం ముందు మీ అహంకారం నిలబడదు. అధికారం అడ్డం పెట్టుకుని ఏదో చేయాలనుకుంటే ఇక్కడ సాగదు' అని జగదీష్ రెడ్డి విమర్శించారు. 'సూర్యాపేట నుంచి మళ్ళీ మొదలైంది. బీఆర్ఎస్ గెలుపు. పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి విజయం సాధించాలి. అందుకోసం కష్టపడాలి. కాంగ్రెస్ హామీలపై ప్రజల పక్షాన నిలబడాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఉద్యమంలో లాగా సింహాల్లా కదలాలి. రైతుబంధు పడట్లేదు. కరెంట్ పోతుంది. రైతుబంధుకు 15 వేలు అని మోసం చేస్తున్నరు. రెండు లక్షల రుణమాఫీ సోనియా పుట్టినరోజు నుంచి ఇస్తాం అన్నారు. మరి అది ఏ పుట్టినరోజో చెప్పలేదు. సాగర్ ఆయకట్టుకు కృష్ణా నీళ్లు ఇవ్వలేక పోయారు. ఎస్ఆర్ఎస్పీలో నీళ్లు ఉన్నా ఇవ్వడం లేదు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి. వారం పది రోజుల్లోనే కేసీఆర్ బయటకు వస్తారు. తొందరలోనే నల్లగొండ వస్తానని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం' అని మాజీ మంత్రి పిలుపునిచ్చారు.

సంపాదకీయం

# ఇంకా వృద్ధ సింహాలేనా!

అగ్రరాజ్యమైన అమెరికా ఎన్నికలను పరిశీలిస్తే.. అక్కడ వయసు పైబడిన వారే తప్ప.. యువతరం అగ్రపీఠాన్ని అధిరోహించే అవకాశాలు దగ్గరలో ఉన్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. ప్రపంచ దేశాలను శాసించే స్థాయిలో యువతరం ఎప్పుడు ఎదుగుతుందా అని ప్రపంచ వ్యాప్తంగా ఎదురు చూస్తుంటే.. అందుకు భిన్నంగా అగ్రరాజ్యం ఎన్నికలు జరుగుతుండడం ఇప్పుడు ప్రధానమైన చర్చకు దారి తీసింది. ఇదిలా ఉంటే పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి పీఠాన్ని అధిరోహించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఎప్పుడు జరిగినా యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా పరిశీలిస్తూ ఉంటుంది. ముఖ్యంగా శత్రుదేశాలపై అమెరికా నూతన అధ్యక్షుడు వ్యూహం ఎలా ఉంటుందో అన్నఆందోళనతో ఒకరైతే ద్వైపాక్షిక సత్సంబంధాలు కొనసాగించడానికి సరికొత్త మార్గాలను అన్వేషించడానికి అమెరికా మిత్రదేశాలు ఉవ్విళ్లూరుతుంటాయి. ప్రపంచ దేశాలను శాసించేలా కీలక నిర్ణయాలు తీసుకోవడంలో అగ్రరాజ్యానిదే పెద్దపీట. ఆ తరువాతే ఇతర దేశాలు అభిప్రాయాలుంటాయి. ఇటువంటి నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికలు మరింత కీలకం కానున్నాయి. దశాబ్దాల కాలంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎప్పుడైనా ఎవరైనా యువ నాయకుడు పోటీ చేస్తారా? లేదా? అనే విషయంలో ప్రపంచ దేశాలు ఎదురు చూస్తూనే ఉంటున్నాయి. కానీ ఎప్పటికప్పుడు ఆ ఎదురు చూపులు అడియాశలైపోతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో అభ్యర్థులు శరవేగంతో తమ గెలుపు ఓటములపై కసరత్తు ముమ్మరం చేశారు. అయోవా రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో గెలిచిన అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇప్పుడు న్యూ హ్యాంప్‌షైర్ రాష్ట్ర ప్రైమరీలోనూ మెజారిటీతో గెలవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ వరుసగా రెండు రాష్ట్రాల్లో గెలిస్తే దేశాధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ నామినేషన్ ఆయన్నే వరించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ (డెమొక్రాటిక్ పార్టీ)తో డోనాల్డ్ ట్రంప్ తలపడటం ఖాయమవుతుంది. అధ్యక్ష పదవికి బైడెన్ (81), ట్రంప్ (77) వంటి వృద్ధ సింహాలు తప్ప మరో గతి లేదా అని మెజారిటీ అమెరికన్ ఓటర్లు ఇప్పుడు మదనపడుతున్నారు. అధ్యక్ష పదవికి నామినేషన్ కోసం పోటీపడిన అభ్యర్థుల్లో ముగ్గురు ఇప్పటికే తప్పుకోవడంతో రిపబ్లికన్ పార్టీలో పోటీ అంతా ట్రంప్, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ మధ్యనే కేంద్రీకృతమైంది. భారత సంతతికే చెందిన మరో అభ్యర్థి వివేక్ రామస్వామి, న్యూ జెర్సీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ, ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్లు బరి నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే. రామస్వామి, డిశాంటిస్లు ట్రంప్‌కు తన మద్దతు ప్రకటించారు. క్రిస్టీ మాత్రం మొదటి నుంచి ట్రంప్‌ను వ్యతిరేకించడంతో ఆయన మద్దతుదారులు నిక్కీ హేలీ వైపు మొగ్గు చూపించే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా, న్యూ హ్యాంప్ షైర్ గవర్నర్ సునును మద్దతు ఉన్న హేలీ ఆ రాష్ట్ర ప్రైమరీలో ట్రంప్‌కు గట్టి పోటీ ఇవ్వనున్నారు. ఇక్కడ కూడా అయోవాలో మాదిరిగా ట్రంప్ గెలిస్తే, పోటీ నుంచి తప్పుకోవలసిందిగా హేలీపై ఒత్తిడి పెరగడం ఖాయమనిపిస్తోంది. న్యూ హ్యాంప్‌షైర్‌లోని కుగ్రామం డిక్స్ విల్నాచ్‌లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో హేలీయే గెలుపొందారు. ఆ గ్రామంలోని మొత్తం ఆరుగురు ఓటర్లు హేలీకే ఓటు వేశారు. వీరిలో నలుగురు రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదు కాగా, మిగిలిన ఇద్దరు తటస్థ ఓటర్లు. ఆరుగురు ఓటర్ల పోలింగ్ ప్రక్రియ కవరేజికి 60 మందికి పైగా విలేకరులు హాజరయ్యారు. సాండర్స్ చాలా పాతవాడు. అలాగే బైడెన్ కూడా. ట్రంప్ కూడా. డెమొక్రాటిక్ ప్రైమరీలో సూపర్ ట్యూస్డే పునరాగమనాన్ని జరుపుకోవడానికి జో బైడెన్ కాలిఫోర్నియాలోని వేదికపై నిలబడిన కొద్ది సేపటికే అనూహ్యంగా మూడు విషయాలు చకచకా జరిగాయి. అతను గుంపు నుండి ఉరుములతో కూడిన చప్పట్లతో అక్కడి ప్రాంగణం మారుమ్రోగింది. జో బైడెన్ తన భార్యను పొరపాటున తన సోదరిగా భావించాడు. బైడెన్ గందరగోళంగా, అడపాదడపా స్లర్రీగా, అప్పుడప్పుడు వర్ణించలేని ప్రసంగం చేయడం విమర్శలకు దారి తీసింది. బై బిడెన్ తడబాటుతో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించేందుకు అవరోధాలు ఏర్పడవచ్చు అని అమెరికన్లు వ్యాఖ్యానించడం గమనార్హం. అమెరికా 2024 సార్వత్రిక అధ్యక్ష ఎన్నికలకు ఇద్దరు రిపబ్లికన్ అభ్యర్థులు తమ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ఉండేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అధ్యక్షుడు జో బైడెన్ డెమొక్రాటిక్ పార్టీ వ్యూహాత్మక నామినీగా ఉండగా, అనేక మంది మూడవ పార్టీ ఆశావహులు పోటీలో చేరారు. అమెరికా మాజీ అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన డోనాల్డ్ ట్రంప్ నాలుగు వేర్వేరు క్రిమినల్ కేసుల్లో తన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. మాజీ అమెరికన్ అధ్యక్షుడుగా రిపబ్లికన్లలో తన ప్రజాదరణను పెంచుకోవడానికి,అలాగే అవసరమైన నిధులను సేకరించడానికి తన శక్తియుక్తులను వాడుకుంటున్నారు. తాజా రాయిటర్స్/ ఇప్సోస్ పోలింగ్‌లో రిపబ్లికన్ ఫ్రంట్ రన్నర్‌గా అతనిని చేయడంలో సహాయపడింది. ట్రంప్ అయోవాలో పార్టీ మొదటి నామినేటింగ్ పోటీలో సగానికి పైగా ఓట్లతో విజయం సాధించారు. 77 ఏళ్ల ట్రంప్, తన రెండవ నాలుగేళ్ల పదవీ కాలాన్ని అడ్డుకోవడానికే ఈ నేరారోపణలను రాజకీయ మంత్రగత్తె వేటగా అభివర్ణించారు. డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను ఆ దేశ న్యాయశాఖ తీవ్రంగా ఖండించింది. మళ్లీ ఎన్నికైతే ట్రంప్ తన శత్రువులపై ప్రతీకారం తీర్చుకుంటానని ప్రమాణం చేశారు. మాజీ సౌత్ కరోలినా గవర్నర్‌గా, ఐక్యరాజ్య సమితిలో ట్రంప్ రాయబారిగా పని చేసిన హేలీ (వయసు 52 సం.) బైడెన్ (వయస్సు 81 సం.)తో పాటు డోనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే తన సాపేక్ష యవ్వనాన్ని, అలాగే భారతీయ వలసదారుల కుమార్తెగా తన నేపథ్యాన్ని బలంగా వినిపించారు. హేలీ రిపబ్లికన్ పార్టీలో చాలా మంది సహచరుల కంటే ఒక స్త్రీగా, స్వజాతి సమస్యలను విశ్వసనీయ పద్ధతిలో పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న గొప్ప సంప్రదాయవాదిగా పేరు సంపాదించారు. నిక్కీ హేలీ విదేశాలలో అమెరికా ప్రయోజనాలకు దృఢమైన రక్షకురాలిగా కూడా తనను తాను నిలబెట్టుకుంటానని హామీ ఇస్తున్నారు. ట్రంప్ నిర్వహణ శైలి చాలా అస్తవ్యస్తంగా ఉందని, ప్రభావవంతంగా విభజించదగినదని నిక్కీ హేలీ బలంగా వాదిస్తున్నారు. రాయిటర్స్/ ఇప్సోస్ సర్వే ప్రకారం ఆమె రిపబ్లికన్లలో 12% మద్దతుని పొందింది, ఆదివారం తప్పుకున్న ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్ తర్వాత అయోవాలో డెమొక్రాటిక్ పార్టీ మూడవ స్థానంలో నిలిచింది. జో బైడెన్, ఇప్పటికే ఆయన అమెరికా అధ్యక్ష పీఠంపై ఉన్నారు. వయసు, పేలవమైన ఆమోదం రేటింగ్‌ల గురించి ఆందోళనల మధ్య పదవిలో మరో నాలుగు సంవత్సరాలు తనకు సత్తువ ఉందని ఓటర్లను ఒప్పించేందుకు సర్వశక్తులను ఒడ్డుతున్నారు. ట్రంప్‌ను ఓడించగల ఏకైక డెమొక్రాటిక్ అభ్యర్థి ఆయనేనని బైడెన్ మిత్రపక్షాలు చెబుతున్నాయి. ఇటీవలి రాయిటర్స్/ఇప్సోస్ పోల్ అతనికి 35%, ట్రంప్‌కి సమానమైన మద్దతునిచ్చింది. తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించినప్పుడు బైడెన్ అమెరికన్ ప్రజాస్వామ్యాన్ని రక్షించడం తన పని అని ప్రకటించాడు. జనవరి 6, 2021న ట్రంప్ మద్దతుదారులు అమెరికా క్యాపిటల్ దాడిని ప్రస్తావించారు. తోంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి పాశ్చాత్య ప్రభుత్వాల ప్రతిస్పందనకు బైడెన్ నాయకత్వం వహించారు. పాలస్తీనా భూభాగంలో కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చేందుకు విఫలమైనందుకు అతను తన పార్టీలోని కొంతమంది నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిని పెంచడానికి భారీ ఆర్థిక ఉద్దీపన కార్యక్రమాన్ని చేపట్టారు. అవస్థాపన ఖర్చు ప్యాకేజీల ద్వారా ముందుకు వచ్చారు. అయినప్పటికీ అతను ఓటర్ల నుండి ఆశించినంతగా గుర్తింపు పొందలేకపోయారు. మరియాన్నే విలియమ్స్: మరియాన్నే విలియమ్స్ వయసు 71 సం. విలియమ్స్ ఓ గొప్ప రచయిత్రి. అలాగే స్వయం- సహాయ గురువు మరియాన్నే విలియమ్సన్ అమెరికాలో కీర్తిని సాధించుకున్నారు. వైట్ హౌస్ కోసం తన రెండవ, లాంగ్ -షాట్ బిడ్‌ను 'న్యాయం, ప్రేమ' వేదికపై ప్రారంభించారు. ఆమె 2020 ప్రెసిడెన్షియల్ ప్రైమరీలో డెమొక్రాట్‌గా పోటీ చేశారు. అయితే ఓట్లు వేయకముందే రేసు నుండి తప్పుకుంది.

# రాజ్యాంగ ప్రతిరూప కర్త బి.ఎన్.రావు




బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందించిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు... "షెడ్యూల్డ్ కులాల ప్రయోజనాలను కాపాడుకోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతాయుతమ్కెన అధికారం చేపట్టమని నాకు అప్పగించారు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛైర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్యపడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగ్కెన, మరింత సమర్థవంతుల్కెన వారుండటం. అలాగే..."నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంతవరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు". అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొన డాన్ని బట్టి నరసింహా రావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది.

రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ గారు కూడా రాజ్యాంగ సంతకం రోజున బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది. 1887 ఫిబ్రవరి 26న సంప్రదాయ బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరెన్నిక గని, బ్రిటిష్ ఇండియాలో న్యాయమూర్తిగా పని చేసి, అపార అనుభవం గడించి, 1947 లో బర్మా మరియు 1950 లో భారతదేశం యొక్క రాజ్యాంగాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 - 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (1950-52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడిగా పని చేశారు. కొంతకాలం (1944-45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు . ఫిబ్రవరి 1952 నుండి మరణించే వరకు, హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థాన న్యాయమూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు.

1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాండాను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభుత్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ,1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. సంస్కరణల కార్యాలయంలో ఉండటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించ బడ్డారు., రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారుగా నియుక్తులు అయినారు. రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమగ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం మరియు భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకోగలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు. 1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహాదారుగా బిఎన్ రావు నియమించ బడ్డారు.

ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయిదాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946 లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు మరియు అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు. రాజ్యాంగ సలహాదారుగా అయన తయారుచేసిన ముసాయిదా అక్టోబర్ 1947 లో సమర్పించ బడింది. ఇతరదేశాల యొక్క రాజ్యాంగాలప్కె తనకు గల విస్తృత పరిజ్ఞానంతోఅలాగే మన దేశంలోని పరిస్థితులప్కె తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చారు రావు. ఈ ముసాయిదాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించినవి పరిగణనలోకి తీసుకోబడ్డాయి. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారుచేసిన రాజ్యాంగం యొక్క ముసాయిదాను పరిశీలించడానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది.

ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించడానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వబడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించబడింది. రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్ ను 315 గా రూపొందించారు. చివరకి 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారంగానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.

# సామాజిక ఉద్యమాల దిక్సూచి

రిజర్వేషన్ ఫలాలు అట్టడుగున ఉన్నవారికి దక్కినప్పుడే వాటి ప్రయోజనం నెరవేరుతుందని, అందుకే ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ ఫలితాలు అందాలని, అప్పుడే సామాజిక న్యాయ భావనకు అర్థముంటుందని అంబేద్కర్ చెప్పారు. అంబేద్కర్ భావజాలాన్ని తూ.చా తప్పకుండా పుణికి పుచ్చుకుంది ఎమ్మార్పీఎస్. అవమానాలు నిత్యం జీవితంలో భాగమై... దక్కాల్సిన అవకాశాలు రక్షించుకోలేని స్థితిలో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల పక్షాన పోరాటానికై, ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల విధానం వల్ల నష్టపోయిన ఉపకులాల వారికి విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాలలో రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో కేవలం 20 మంది యువకులతో ఏర్పడిన సంస్థ ఎమ్మార్పీఎస్. మూడేళ్లలోపే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి 1997 నాటికి ఎస్సీ వర్గీకరణను టీడీపీ ప్రభుత్వం అమలు చేసే విధంగా పోరాడి సాధించింది. దీనిని కొందరు స్వార్థపరులు హైకోర్టు ద్వారా అడ్డుకున్నారు. మరోసారి వర్గీకరణకై మలివిడత పోరాటం చేయడంతో 1999 నవంబర్ నాటికి 2వ సారి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దాదాపు 5 సంవత్సరాలు వర్గీకరణ అమలు జరిగిన కాలంలోనే మాదిగలకు, ఉపకులాలకు విద్యా, ఉద్యోగ రంగాలలో వేలాది మాదిగ నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు. కానీ మరోసారి సుప్రీంకోర్టులో కేసు వేసి వర్గీకరణను అడ్డుకున్నారు కొందరు స్వార్థపరులు.

అందుకే ఆనాటి నుండి పార్లమెంట్‌లో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం 2004 నుంచి నేటి వరకు నిత్యం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తూనే ఉంది. ఇది మొత్తంగా 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం. ఈ ప్రస్థానంలో సామాజిక అంతరాలపై ఎన్నో పోరాటాలు చేసింది ఎమ్మార్పీఎస్. ఈ దేశంలో సామాజిక న్యాయం కోరుకునే ప్రతి ఒక్కరూ వర్గీకరణకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వర్గీకరణ సామాజిక న్యాయాన్ని కోరే తొలిమెట్టు. వర్గీకరణ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన. సమైక్యత పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకోవడానికి కుట్రలు ఏ విధంగా జరిగాయో అదే పద్ధతిలో దళితుల ఐక్యత పేరుతో వర్గీకరణను అడ్డుకునే కుట్రలు జరిగాయి.... జరుగుతూనే ఉన్నాయి. గతంలోని ప్రభుత్వాలు వర్గీకరణ చేస్తామని హామీనిచ్చి మోసం చేయగా, బీజేపీ ఇదే హామీనిచ్చి అధికారంలోకి వచ్చింది. అందుకే ఇచ్చిన హామీని ఢిల్లీ వేదికగా బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి గుర్తుచేయడానికి నూతన ఉద్యమ పంథాతో పోరాటాలకు ఎమ్మార్పీఎస్ సిద్ధపడింది. అప్పటి నుండి ఢిల్లీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ కేంద్రంగా మారింది. ఈ కృషి ఫలితంగానే మాదిగ విశ్వరూప సభకు నరేంద్రమోడీ వచ్చి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మరోసారి హామీనిచ్చారు. అందులో భాగంగానే ఇటీవలే కేంద్ర ప్రభుత్వం కేంద్ర కేబినెట్ కార్యదర్శి సారథ్యంలో ఓ కమిటీని ఏర్పరచారు.

నిజానికి ఎమ్మార్పీఎస్ పుట్టకముందు నుంచే మాదిగ, ఇతర ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని 1982లో అప్పటి ఉదయగిరి యంఎల్ఏ, మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. ఎమ్మార్పీస్ ప్రధాన లక్ష్యం అయినటువంటి ఎస్సీలను వర్గీకరించి ఎ,బి,సి,డి లుగా చేయాలన్నదే. అంటే ఎస్సీలలో ఎవరు వెనుకబాటుతనంలో ఉన్నారో, వారికి ముందుగా రిజర్వేషన్ ఫలాలు అందాలన్నది ప్రాథమిక లక్ష్యం. ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పడిన కమిషన్ త్వరగా రిపోర్టు ఇవ్వాలని తద్వారా, ఏ,బీ,సీ,డీ వర్గీకరణపై పార్లమెంటులో చట్టం చేసి ఈ న్యాయమైన డిమాండును పరిష్కరించి సామాజిక న్యాయాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను.

# జన నాయకుడికి సమున్నత గౌరవం

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీరుడు కర్పూరీ ఠాకూర్కు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించడం హర్షణీయం. రాజకీయ లబ్ధి కోసమే కర్పూరీ ఠాకూర్కు ఆయన శత జయంతి సందర్భంగా భారతరత్న ప్రకటించిందని విమర్శకులు విమర్శిస్తున్నా, కనీసం ఏదో ఒక రూపంలో. దేశంలోని అణగారిన వర్గాలకు చెందిన కర్పూరీ లాంటి దిగ్గజ నేతను ఇన్నాళ్లకైనా గుర్తించడం ప్రశంసనీయం. కర్పూరీ ఠాకూర్ 1924 జనవరి 24న బీహార్‌లో జన్మించిన ఆయన గాంధీజీ, సత్యనారాయణ సిన్హాల స్వతంత్ర పోరాట పద్ధతులకు ఆకర్షితులై వారి బాటలో నడిచారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో చేరి ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని స్వాతంత్ర్య కాంక్షను ప్రజల్లో రగిలించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చేరి డిగ్రీలో కళాశాల విద్యకు దూరమయ్యారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. ఈ క్రమంలోనే 26 నెలలపాటు జైలు జీవితం గడిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, సొంత గ్రామంలో ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి, తదనంతర కాలంలో సోషలిస్టు పార్టీ విధానాలకు ఆకర్షితుడై 1952లో తాజ్‌పూర్ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ తరఫున విధాన సభకు ఎన్నికయ్యారు. విధాన సభకు ప్రాతినిధ్యం వహిస్తూనే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. బీహార్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పనిచేసే సమయంలో విద్యా మంత్రిగా ఉన్న ఆయన బ్రిటిషు వారు రుద్దిన ఇంగ్లిష్‌ను పరిహరించాలని మెట్రిక్యులేషన్‌లో ఇంగ్లిషు తప్పనిసరి అనే నిబంధనను తొలగించారు. ఆ తర్వాత రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగానూ, రెండు సార్లు కొద్ది కాలం వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగానూ పనిచేశారు. 36 సంవత్సరాలు ఓటమి ఎరుగని నేతగా వెలుగొందారు. బీహార్ రాష్ట్రంలో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి ఆయనే. ఆయన పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించారు. కర్పూరీ ఠాకూర్ విద్యకు అత్యంత ప్రాముఖ్యం ఇచ్చారు. ఆయన హయాంలో బిహార్‌లోని అనేక వెనుకబడిన ప్రాంతాలలో కర్పూరీ ఠాకూర్ పేరు మీద అనేక పాఠశాలలు, కళాశాలలు స్థాపించబడ్డాయి. బిహార్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకు ఆయన తీవ్ర కృషి చేశారు. 1975లో దేశంలో నెలకొన్న అత్యవసర పరిస్థితిలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌తో కలిసి 'సంపూర్ణ విప్లవం' పేరిట సమాజంలో మార్పు కోసం ఉద్యమించారు. పేదలు, వెనుకబడిన వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో 1977లో బిహార్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన వర్గాలకు 26 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. తర్వాత కాలంలో ఓబీసీల అభ్యున్నతి కోసం మండల్ కమిషన్ ఏర్పాటుకు అది తొలి అడుగుగా మారింది. సంయుక్త సోషలిస్టు పార్టీకి అధ్యక్షుడిగా పని చేసిన ఠాకూర్ లాలూ ప్రసాద్ యాదవ్, రామ్ విలాస్ పాశ్వాన్, దేవేంద్ర ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ వంటి వారికి రాజకీయ గురువుగా వ్యవహరించారు. ప్రజలు ఆయన్ని 'జన్ నాయక్' అని కీర్తించేవారు. 1988 ఫిబ్రవరి 17న తన 64 ఏళ్ల వయసులో గుండెపోటుతో మరణించారు. సమస్తీపూర్ జిల్లాలోని ఆయన పుట్టిన పితౌంఝియా గ్రామానికి ఆయన మరణానంతరం 'కర్పూరీ గ్రామ్'గా పేరు మార్చారు. దర్భంగా - అమృత్‌సర్ మధ్య ప్రయాణించే రైలుకు 'జన్ నాయక్ ఎక్స్‌ప్రెస్'గా నామకరణం చేశారు. ఆయన గౌరవార్థం భారత ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది.

## జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న డాక్టర్ శివకుమార్




**వాస్తవ నేస్తం,మంచిర్యాల:** కేరళలోని కొచ్చిలో శనివారం జరిగిన భారత జాతీయ శిశు వైద్యుల సదస్సులో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ కు చెందిన డాక్టర్ కాసం శివకుమార్ కు తల్లిపాల వారోత్సవాలు, చిన్నపిల్లల సంరక్షణ కార్యక్రమాల పైన ప్రజలకు అవగాహన కలిగించి సమర్థవంతమైన సేవలను అందించినందుకు గాను డాక్టర్ శివకుమార్ కు జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు లభించడం మన జిల్లాకే గర్వ కారణం అని డాక్టర్ ను పలువురు అభినందించారు. డాక్టర్ శివకుమార్ ప్రస్తుతం పెటేల్స్ నియో కేర్ కరీంనగర్ లో నిర్వహిస్తూ ఎంతో మంది చిన్నపిల్లలకు తన సేవలు అందిస్తున్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే




**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** నియోజకవర్గంలోని బాలనగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్లో రాజీవ్ గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని టోర్నమెంట్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాజీవ్ గాంధీ నగర్ లో క్రికెట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని కులాలకు మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఏర్పాటు చేయడం వలన మానసిక ఉల్లాసంతో పాటుగా ఆరోగ్యాలు కూడా మెరుగుపరుచుకోవచ్చని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు అజీజ్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, యూత్ అసోసియేషన్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**వాస్తవ నేస్తం,కోటగిరి:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి పోతంగల్ గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించామని ఎస్సై తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సత్తు మల్లేష్‌ని పరామర్శించిన తుల అరుణ్ కుమార్




**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ తండ్రి సత్తు నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ శనివారం వారి స్వగృహానికి చేరుకొని సత్తు మల్లేష్ ని పరామర్శించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. తుల అరుణ్ కుమార్ వెంట భోథ్ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు జావెద్, సాజిద్, అఫ్రోజ్, భోథ్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నేత శివ యాదవ్, ఇచ్చోడ మండలం కాంగ్రెస్ పార్టీ నేతలు కుంట ప్రవీణ్ రెడ్డి, సుభాష్ నాయక్, గుడిహత్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అంకత్ రవి, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చట్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూర్ లో ఉచిత పశు వైద్య శిబిరం



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ వొల్లె లక్ష్మీ ప్రారంభించారు. వైద్య శిబిరంలో 12 పశువులకు గర్భ నిర్ధారణ,10 పశువులకు గర్భకోశ చికిత్సలు, 35 పశువులకు సాధారణ చికిత్సలు, 40 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ రాంరెడ్డి, పశు వైద్యులు డా.సురేష్ కుమార్, జూనియర్ డాక్టర్లు రాజేందర్, ప్రకాష్, అభిషేక్, సిబ్బంది మంజుల, సుధీర్ గౌడ్, గోపాల మిత్రులు రియాజ్, సాయిలు, నగేశ్, తుకారం, నాయకులు లింగప్ప, వెంకట్ రెడ్డి, పశువుల పెంపకందార్లు పాల్గొన్నారు.

# డాక్టర్ vs ఆఫీసర్.!

**రంగంలోకి రియల్టర్, యాక్టర్**
**ట్రై చేస్తున్న 'పొలిటికల్ ఫ్రెషర్స్'**
**పొలిటీషియన్స్ పై నో డిస్కషన్స్**
**సీనియర్లకూ.. నో ఇంపార్టెన్స్**
**'ఆదిలాబాద్' పార్లమెంట్ బరిలో ఎవరు?**
**టికెట్టు రేసులో 'న్యూ ఫేసెస్'**
**జాతీయ పార్టీలకు ప్రాధాన్యత**

**–ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464**



ఒకరు డాక్టరు.. ఇంకొకరు ఐఆర్ఎస్ ఆఫీసరు.. మరొకరు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసే రియల్టరు.. పలు చిత్రాల్లో కీలకపాత్ర పోషించిన నటుడు ఇంకొకరు.. వీరంతా తమతమ వృత్తులను పక్కనపెట్టి 'పొలిటికల్ ఎంట్రీ' ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. టికెట్ ఇస్తే.. ఒకరిమీద మరొకరు పోటీ చేసేందుకు 'సై' అంటున్నారు. అంతేకాకుండా ఎలాంటి రాజకీయ అనుభవం లేని 'పొలిటికల్ ఫ్రెషర్స్' తాము కూడా రేసులో ఉన్నామంటూ సంకేతాలిస్తున్నారు. వీరి హడావుడిలో సిట్టింగులు, సీనియర్లు కనిపించకుండాపోతున్నారు. దీంతో జాతీయ పార్టీలు కూడా కొత్త వారికే చాన్స్ ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. విజయావకాశాలపై సెగ్మెంట్లలో సర్వే నినిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. దీంతో కేంద్ర, రాష్ట్రాల ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా వీరి కదలికలపై నిఘా పెట్టినట్లు సమాచారం.

## ఈ చిక్కు ప్రశ్నలకు సమాధానాలెక్కడ..?



ఓ మనిషీ..!
అదృశ్యుడైన
ఆ దైవాన్ని ప్రత్యక్షంగా
కళ్లతో దర్శించిందెవరు..?
ముఖాముఖిగా
మాట్లాడిందెవరు..?
అఖండ తేజోమయుడైన...
అత్యంత శక్తి స్వరూపుడైన...
సూర్యున్ని తమ నేత్రాలతో
దర్శించుకోలేని ఈ నరులు...
ఆ సూర్యున్నే సృష్టించిన
ఆ దైవాన్ని ఎలా దర్శించుకోగలరు..?
అది అసాధ్యమే..! అసంభవమే..!
అవివేకమే..! అజ్ఞానమే..! అత్యాశే..!
అది ఒక చిదంబర రహస్యమే...అది
అర్థంకాని ఓ ప్రకృతిమర్మమే సృష్టిధర్మమే.

**రచన:**
**"కవిరత్న"**
**"సహస్రకవి"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**చరవాణి...9110784502**

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇంద్రవెల్లి మండలం ముత్నూర్, కేస్లాపూర్ లో జిల్లా ఎస్పీ గౌస్ అలాం, అదనపు కలెక్టర్, ఇంచార్జి పిఓ ఖుష్బూ గుప్తా లతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ముత్నూర్ నుండి కేస్లాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నాగోబా దేవాలయంలో చేపట్టిన నిర్మాణపనులు వెంటనే పూర్తి చేయాలనీ సూచించారు. ఇంద్రవెల్లి స్థూపం వద్ద సభ ప్రాంగణం, హెలిపాడ్ కు అవసరమైన పనులను చేపట్టాలని అన్నారు. సీఎం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యములో సంబంధిత శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఈఈ నర్సయ్య, ఐటిడిఏ ఈఈ భీం రావ్, రెవిన్యూ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఈ.బి.దాడుల్లో భారీగా మద్యం పట్టివేత

**అనకాపల్లి :** అనకాపల్లి మిరియాల కాలనీ ఓ ఇంటిలో భారీగా మద్యం ఉన్నట్లుగా సమాచారం రావడంతో ఎస్.ఈ.బి సీఐ అనిల్ కుమార్ తన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించారు. వార్డు సచివాలయ పోలీస్, వాలంటరీ సమక్షంలో తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడ భారీగా మద్యం బాటిల్స్ ను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు మూడు లక్షలు ఉంటుందని ఎస్.ఇ.బి అధికారులు అంచనా వేసారు. మద్యం నిల్వ ఉంచిన ఇల్లు ఎవరిది, మద్యానికి సంబంధించిన వ్యక్తుల గురించి అరా తీస్తున్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ



**వాస్తవ నేస్తం,భీంపూర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, మండలంలోని అంతర్ గావ్ పాఠశాలలో ఆదిలాబాద్ జిల్లా విద్యాధికారి (డీఈఓ) ప్రణీత శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన ఉపాధ్యాయులు శిల్ప,శ్రీకాంత్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,జుక్కల్:** నియోజకవర్గంలోని మద్నూర్ మండలంలో మెనూర్ గ్రామంలో సీసి రోడ్డు పనులను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గమే నియోజకవర్గ అభివృద్దే ధ్యేయమన్నారు. నియోజకవర్గంలో రోడ్డు సౌకర్యం లేని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విఠల్ గురూజీ మందాకిని, ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, సురేష్, గంగారాం, మారుతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హస్తం కైవసం అవుతున్న స్థానిక సంస్థలు

**మహబూబ్ నగర్ :** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావంతో స్థానిక సంస్థల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఛైర్మన్లు, అధ్యక్షులుగా ఉన్న పురపాలికలు, మండల పరిషత్‌ల్లో అవిశ్వాస రాజకీయలు జోరందుకున్నాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరినవారు, ప్రస్తుతం కాంగ్రెస్‌కు మద్దతు తెలిపేవారు పెరుగుతుండడంతో స్థానిక సంస్థలు ఒక్కొక్కటిగా హస్తం పార్టీ కైవసం అవుతున్నాయి.రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోని స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల్లో అవిశ్వాసాల రచ్చ కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గి మున్సిపాలిటీలో అవిశ్వాస పరీక్షలో నెగ్గి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. ఎన్నికల ముందు పార్టీలో చేరిన కౌన్సిలర్లతో బలం పెంచుకున్న కాంగ్రెస్ అనంతరం ఛైర్ పర్సన్ పై అవిశ్వాసానికి తెరలేపింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన మున్సిపల్ అవిశ్వాసంలో ఓడడంతో బీఆర్ఎస్ పార్టీకి తొలి షాక్ తగిలింది. కోస్గి మున్సిపాలిటీలో మొత్తం 16 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఒకరు మరణించారు, మరొకరిపై అనర్హత వేటు కొనసాగుతోంది. దీంతో ప్రస్తుతం 14 మంది కౌన్సిలర్లు పాలకవర్గంలో కొనసాగుతున్నారు.అయితే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో ఏడు స్థానాల్లో గెలవగా.. ఇద్దరు ఇండిపెండెంట్లుగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో సభ్యుల మద్దతుతో నాలుగేళ్ల క్రితం ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. 15వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మేకల శిరిషను మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ అన్నపూర్ణ, మరో ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ కౌన్సిలర్ల సంఖ్యా బలం సంపాదించింది. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సైతం ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో



మున్సిపల్ ఛైర్మన్ మేకల శిరిషపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు సిద్ధపడ్డారు. ఈ నెల 4వ తేదిన జిల్లా కలెక్టర్‌కు 11మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం నోటిసులు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి 10 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఒకరు స్వతంత్ర కౌన్సిలర్ హాజరయ్యారు. మొత్తం సభ్యుల్లో 11మంది కోరంగా నిర్ణయించిన అధికారులు అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించారు. సమావేశానికి హాజరైన 11మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్ధతు తెలుపుతూ చేతులు ఎత్తారు. దీంతో ఛైర్ పర్సన్ మేకల శిరిషపై అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాసంపై ఓటింగ్ జరుగుతున్న క్రమంలో ప్రస్తుత మున్సిపల్ ఛైర్ పర్సన్ మేకల శిరిష సమావేశానికి హాజరుకావడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. అవిశ్వాసంపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశానని.. ఇప్పుడు ఓటింగ్ ఎలా నిర్వహిస్తారని ప్రిసైడింగ్ అధికారిగా ఉన్న ఆర్డీవో రామచందర్‌తో వాగ్వాదానికి దిగింది. దీంతో సమావేశంలో కొంత అనిశ్చితి నెలకొంది. న్యాయస్థానం నుంచి తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని ప్రిసైడింగ్ అధికారి వెల్లడించారు. నిబంధనల మేరకు అవిశ్వాసంపై సమావేశం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. దీంతో పోలీసుల జోక్యంతో మున్సిపల్ ఛైర్ పర్సన్ మేకల శిరిషను బయటకు పంపించారు అధికారులు. ఇక అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే నూతన మున్సిపల్ ఛైర్ పర్సన్ ను ఎన్నుకుంటామని వెల్లడించారు. తదుపరి మున్సిపల్ ఛైర్ పర్సన్ రేసులో 13వ వార్డు కౌన్సిలర్ బెజ్జు సంగీత పేరు కాంగ్రెస్ పార్టీ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం

http://vaasthavanestham.com

# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## నాటేసిన పొలాన్ని ధ్వంసం

**బోర్ మోటర్ డబ్బాను కాల్చివేసిన దుండగులు**

**న్యాయం చేయాలని రైతు ఆవేద**




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని జంగంపేట్ గ్రామంలో రైతన్న వీరారెడ్డి తన బాధను మీడియాతో పంచుకున్నారు. తాను నాటేసిన పొలాన్ని నాటు మొత్తం పీకి వేసి పడేసి, తమ బోర్ బాక్స్ మొత్తం కాల్చివేశారని వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. తాను పండించుకుంటున్న కూరగాయలు టమాటా, బీరకాయ, సొరకాయ పంటలను కూడా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. జగంపేట గ్రామంలో సర్వేనెంబర్ 376/15 గల నా పొలంలో ఇంత దుర్మార్గానికి కారుకులైనపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని రైతు శేరికరి వీరారెడ్డి అన్నాడు. దుండగులపై దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేశాడు.

## గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులుగా యనగండ్ల నరేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండల కేంద్రంలో గీత కార్మిక సంఘం సభ్యులు జిన్నారంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో గౌడ సంఘం అధ్యక్షులుగా యనగండ్ల నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మెట్టు సురేందర్ గౌడ్, డైరెక్టర్లుగా కోకర్ శ్రీనివాస్ గౌడ్, గోపగోని రాజు గౌడ్, గోకర్ చంద్రకళను, గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంతో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న యనగండ్ల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ సంఘం సభ్యులు తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిన్నారం గౌడ సంఘాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను గౌడ సంఘ అదేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం గౌడ సభ్యులు పాల్గొన్నారు.


## బండి సంజయ్ ను కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా నియమింపబడిన గోదావరి అంజి రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ అంజిరెడ్డి కరీంనగర్ లోని తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడొద్దు

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విఠల్ రెడ్డి**



**వాస్తవ నేస్తం,ముధోల్:** కుబీర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు విఠల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాని, కార్యకర్తలు గాని అధైర్య పడొద్దన్నారు. ప్రతి సమస్యకి ముందుండి అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ కొమురెవర్, మండల కన్వీనర్ అనిల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్వర్, చౌహన్ శంకర్, పిరజీ, పిఎసిఎస్ చైర్మన్ గంగచరణ్, వైస్ ఎంపీపీ మొయిన్, మండల కో ఆప్షన్ దత్త హరి పటిల్, దిగంబార్ పటిల్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రాములు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలిపించి చరిత్ర సృష్టించిన ప్రజలకు ధన్యవాదాలు

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** తనను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపేందుకే ప్రజా నాయకుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారు చేపట్టిన కృతజ్ఞతా యాత్ర శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 25వ డివిజన్ పరిధిలో ముమ్మరంగా కొనసాగింది. తమకు కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి స్థానిక కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆల్విన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎన్టీఆర్ పార్కు వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో కేటీఆర్ సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచానని, మరో పక్క కుల,మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేశామన్నారు. గత తొమ్మిది ఏళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి చేపట్టబోయే అభివృద్ధిపై నమ్మకంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా 85,576 ఓట్ల మెజార్టీతో నాకు అఖండ విజయాన్ని అందించిన మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు. మీరు అందించిన ఇంతటి గెలుపుతో నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమాన్ని మరింత చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ అద్యక్షులు రంగ రాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆల్విన్ మాజీ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్స్, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

## బోథ్ కోర్టు జడ్జి బి హుస్సేన్



**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** మండలంలోని బూతాయి(బి) గ్రామంలో న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో గ్రామ స్తులకు చట్టాల గురించి అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోథ్ కోర్టు జడ్జి బి హుస్సేన్ హాజరైన మాట్లాడు తూ.. గ్రామస్తులు చేడు వ్యాసనా లకు దూరంగా ఉంటూ, గంజా యి సాగు చేయకుండా గ్రామంలో కేసులు లేకుండా గుడుంబా రహిత, గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. మోటారు వెహికిల్, బాల్యవివాహాలు, విద్య హక్కు చట్టం, లోక్ ఆదాలత్ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి ని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాడ్గ్నేశ్వర్, బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాదులు దమ్మాపాల్, ఎట్టం రాములు, ఎక్సైజ్ సిఐ రాజమౌళి, ఏఎస్ఐ దారసింగ్, ఉప సర్పంచ్ సంతోష్, ముండే హరిచంద్, పాటిల్ సత్యజి, భాంగే మారుతీ, సంభజి మాధవ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు పెద్దపీట: కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు




**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధి జానకి రామ టవర్స్ వద్ద చేపడుతున్నటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి నేడు పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేసారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, దేవి డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు హరి సురేష్, ఆదినారాయణ, కిరణ్, నవీన్, సురేష్, శరత్, ప్రభాకర్, మణికంఠ, విజయ్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారం తిని విద్యార్థులు అస్వస్థత

- మండల పరిషత్ పాఠశాలలో ఘటన
- మధ్యాహ్న భోజనం తిని అవస్థతకు గురైన నలుగురు విద్యార్థులు
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**వాస్తవ నేస్తం,అనంతగిరి:** కల్తీ ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో శనివారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా భోజనం చేసిన విద్యార్థుల్లో సుమారు నలుగురికి వాంతులు అయ్యాయి. మధ్యాహ్నం భోజనం తర్వాత ఇంటికి వెళుతున్న కొత్తపల్లి సాత్విక్ అనే నాలుగో తరగతి విద్యార్థి మార్గమధ్యలో కళ్ళు తిరిగి పడిపోయాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, పాఠశాలల ఉపాధ్యాయులు హుటా హుటా నా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి సలీం షరీఫ్ తో పాటు తహసీల్దార్ రవికుమార్ పాఠశాలకు చేరుకొని విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్యం పై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యం పై మండల వైద్యాధికారి డాక్టర్ రంజిత్ ను వివరణ కోరగా ఆసుపత్రికి ఇద్దరు విద్యార్థులను వారి తల్లిదండ్రులు తీసుకొ చ్చారని ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం బాగానే ఉందన్నారు.





**పాఠశాలలో ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు..**

కల్తీ ఆహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఆందోళన చేపట్టారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారానికి బదులుగా కల్తీ ఆహారం పెట్టి తమ పిల్లలు భవిష్యత్తును పాడు చేస్తున్నారంటూ ఉపాధ్యాయులపై ఆగ్రహించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్న తీరుపై తల్లిదండ్రులు ఎంఈఓ సలీం షరీఫ్ కు ఫిర్యాదు చేశారు. పరిస్థితిని గమనించిన ఎంఈఓ సలీం షరీఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేయగా తమ పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రవర్తన సరిగా లేదని వాపోయారు. పాఠశాలలో కనీసం మంచినీటి సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇంటి నుండి త్రాగునీరు తీసుకొని రావాల్సి వస్తుందన్నారు. బాత్రూంలో కూడా సరిగా లేకపోవడంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. అనంతరం ఎంఈఓ షరీఫ్ మాట్లాడుతూ.. ప్రతిరోజు వండిన ఆహారంను ఉపాధ్యాయులు ఒకరు ముందుగా తినాలని తర్వాత విద్యార్థులకు పెట్టాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో మంచినీటిని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**తనిఖీలు నిర్వహించిన బియ్యంలో పురుగులు...**

పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కల్తీ జరుగుతుందని భావించిన అధికారులు తనిఖీలు నిర్వహించారు. బియ్యంలో విపరీతంగా పురుగులు ఉండటంతో అధికారుల నిర్గంత పోయారు. తాసిల్దార్ రవికుమార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పురుగులు పట్టిన బిర్యాని వెంటనే మార్చాలని ఆదేశించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, RNI NO: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com